# పత్రికా ప్రకటన

తేది.27.09.2017.

## సమస్యల పరిష్కారం కోరుతూ శాంతి భద్రతల అదనపు డిజి గారిని కలసిన ఏ.పి. అమరావతి రాష్ట్ర హోంగార్డ్స్ సంక్షేమ సంఘం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పని చేస్తున్న హోంగార్డ్స్‌కు సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోరుతూ ది.26.09.2017న శాంతి భద్రతల అదనపు డిజి శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపిఎస్ గారిని ఏపి అమరావతి రాష్ట్ర హోంగార్డ్స్ సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు కలసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా... మృతి చెందిన లేదా పదవీవిరమణ పొందిన వారికి హోంగార్డ్స్ యొక్క ఒక రోజు వేతనం ఇచ్చే విధానం అన్ని జిల్లాల్లో అమలు చేయడం గురించి, నెలకు రెండు రోజుల చొప్పున వేతనంతో కూడిన శెలవు మంజురు చేయాలని, మహిళా హోంగార్డులకు కూడా ప్రసూతి శెలవులు మంజూరు చేయుట గురించి, హోంగార్డ్స్ సీనియారిటీ ప్రాతిపధికన ర్యాంక్‌వైజ్‌గా గౌరవ వేతనం సవరించుట గురించి, పోలీస్ సిబ్బంది పిల్లలకు పోలీస్ నియామకాల్లో రిజర్వేషన్ కల్పించినట్లుగా హోంగార్డ్సు పిల్లలకు కూడా రిజర్వేషన్ కల్పించాలని విన్నవించగా ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు.

కార్యక్రమంలో ఏపి అమరావతి రాష్ట్ర హోంగార్డ్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ వి.శేషాచార్యులు, కార్యనిర్వహక అధ్యక్షులు శ్రీ ఏవై ప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీ బి.రామారావు, ఉపాధ్యక్షులు శ్రీ ఎన్.రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రభాకర్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

-- xx --